విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
మంగళవారం 11 మార్చి, 2025 4 పేజీలు

సోమవారం కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులకు ఉచిత భోజనం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారుల కోసం జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సోమవారం భోజన ఏర్పాట్లు చేయించారు. అన్న క్యాంటీన్ లకు భోజనం సరఫరా చేసే శుభోజనం వారు కలెక్టరేట్ వాహనంలో భోజనం తీసుకు వచ్చి అర్జీదారులకు వడ్డించారు. అన్నం, కూర, పప్పు, పెరుగు, స్వీట్‌తో అర్జీ దారులు తృప్తిగా భోజనం చేశారు. ఇప్పటికే వచ్చె ఆర్జీదా రులకు త్రాగునీరు, వైద్య సదుపాయం, అందుబాటులో ఉంచారు. నేడు మరో అడుగు ముందుకు వేసి భోజనం ఏర్పాటు చేసారు. పేద, ధనిక భేదం లేకుండా అందరూ తృప్తిగా భోజనం చేసారు. ప్రతి వారం దాదాపు 400-500 మంది వరకు వారి వారి సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు వస్తుంటారు. ఒక్కొక్కరిది ఒక్కో సమస్య. అది భూమి సంబంధం కావచ్చు, కుటుంబ సమస్యలు కావచ్చు, ఎవరూ ఆదరించడం లేదనే వృద్ధులు కావచ్చు, ఆర్థిక

2లో

స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు

ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లాలో స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలుపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 12 నెలల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రకటిం చిందని చెప్పారు. ఆ మేరకు ప్రతినెల మూడో శనివారం జిల్లాలో ఆయా శాఖల పరిధిలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి నెలా ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛాంధ్ర థీమ్ మేరకు ఆ నెలలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముందుగానే ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు యాక్షన్ ప్లాన్‌ను ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈకు ముందుగానే అందించాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్వచ్ఛాంధ్ర పై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు స్వచ్ఛంద కార్యక్రమాలను ప్రత్యేకంగా పర్యవేక్షించి, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలు లో జిల్లా స్థాయి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, డస్ట్ బిన్ల వినియోగం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మొదలైన స్వచ్ఛాంధ్ర అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. డిఆర్‌డిఏ, డ్వామా, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్అండ్ బి, విద్యాశాఖ, కాలుష్య నియంత్రణ మండలి, రవాణా శాఖ, పిడి హౌసింగ్ మొదలైన శాఖలు ప్రధానంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై డాక్యు మెంటరీ రూపొందించి, ఫోటోలు అందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ య్యేలా చేపట్టాలని, జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తయారు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓఉదయభాస్కరరావు,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ, డిఆర్‌డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, డీఈవో బాలాజీ రావు, డిటిసి చందర్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా సర్వే అధికారి నాగ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు వ్యర్థాలను అందజేయకుండా బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి, వారికి భారీ జరిమానాలు విధించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా 14వ డివిజన్ స్థానిక బాలాజీ నగర్, ఏ.సీ. నగర్, ద్వారకమయి నగర్, శ్రీనగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.వి.జి.ఎస్. కాలేజీ రోడ్డుపై చెత్త వేస్తున్న వాహనములు గుర్తించి పెనాల్టీలు విధించవలసినదిగా, అక్కడ చెత్త వేస్తున్న వారిని గుర్తించేందుకు సీ.సీ. కెమెరాలు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ జరిగేలా సిబ్బందిని నియమించాలని, కాలువల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి వారికి పెనాల్టీ విధించవలసినదిగా పారిశుద్ధ్య విభాగము అధికారులను ఆదేశించారు. అలహాబాద్ నుంచి వచ్చిన చెత్త సేకరణ వాహనము పనితీరును 14వ డివిజన్ లో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వాటి పని తీరు బాగుంటే ఇంకా కొన్ని వెహికల్స్ తెప్పించి నెల్లూరు నగరంలో చెత్త సేకరణ కోసం ఉపయోగిస్తామని తెలిపారు. ఈ వాహనాలు పూర్తిగా వాతావరణ కాలుష్య రహితమని, ఎలాంటి డీజల్, పెట్రోల్ అవసరం లేకుండా కరెంటు చార్జింగ్ ద్వారా నడుస్తుందని తెలియజేశారు. అనంతరం ఏసీ నగర స్తూపం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ ను పర్యవేక్షించారు. వాటర్ ట్యాంకు రిపేర్లను

2లో

యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

శాసనసభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఎస్సీ, ఎస్టీల వెనుకబాటుతనం పై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతు . కోవూరు నియోజకవర్గంలోని దళిత, గిరిజనులు వున్న 138 గిరిజన కాలనీలలో దాదాపు 30 వేల వరకు గిరిజనులు వున్నారని వారిలో 90 శాతానికి పైగా దారిద్ర్యరేఖకు దిగువన వున్నారని గిరిపుత్రల దయనీయ జీతాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. నిరక్ష్యరాస్యత అవగాహనా రాహిత్యంతో పాటు చాలా మందికి ఆధార్ కార్డులు లేని కారణంగా కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. గిరిపుత్రుల దీన స్థితి చూసి ఇందుకూరుపేట మండలంలో తన చొరవతో 500 కు పైగా ఆధార్ కార్డులు చేయించిన విషయాన్ని వివరించారు. సచివాలయ స్థాయిలో ఓ నోడల్ ఆఫీసర్ ను ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సామాజికంగా వెనుకబడ్డ గిరిజనుల కోసం యువగళం పాదయాత్ర సందర్భంగా యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న మంత్రి లోకేష్ హామీ అమలు చేసియానాదులను ఆదుకోవాలని అభ్యర్థించారు.పొట్ట కూటి కోసం వలసబాట పడుతూ సంచార జీవితం గడిపే యానాదులకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా చేపల వేటకు వలలు, సైకిళ్ళు, ఆటోలు అందించాలని మనవి చేశారు. గత ఐదేళ్లలో మాటలు తప్ప దళితులకు ఆర్థిక లబ్ది చేకూర్చే ఏ పథకం అమలుకు నోచుకోలేదనన్నారు. దళిత బిడ్డల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు చూపించాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో 120 కి పైగా వున్న దళిత కాలనీలలో పాతికేళ్ల క్రితం ప్రభుత్వం కట్టించిన పక్కా గృహాలు శిధిలావస్థకు చేరాయని కొత్తగా పక్కా గృహాలు మంజూరు చేయాలనీ కోరారు. ఇళ్ళు లేక రోడ్ల పక్కన, కాలువల పక్కన గుడెసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న దళిత, గిరిజనుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

సివిల్ కోర్టుల్లో జ్యుడీషియల్ పరిధి సమీక్షించాలి

- జూనియర్ సివిల్ కోర్టులో కేసుల పరిధి రూ.10 లక్షలకు తగ్గించాలి
- పొరుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలి
- ప్రజలకు సత్వరన్యాయం జరిగేలా చూడాలి
- అసెంబ్లీలో గళమెత్తిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి: జూనియర్, సివిల్ కోర్టుల్లో కేసుల పరిధిని సమీక్షించాలని అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే న్యాయవ్యవస్థలో ఎదురవుతున్న పలు పలు ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లారు. జూనియర్ సివిల్ కోర్టులో ప్రామిసరీ నోట్లు ఇతర డాక్యుమెంట్ లపై కేసులు రూ.10 లక్షల వరకే తీసుకునేలా, రూ.10 లక్షలకు పైగా వచ్చే కేసులు సీనియర్ సివిల్ కోర్టు పరిధిలోకి వెళ్లేలా చూడాలని కోరారు. ఈ విధానాన్ని పొరుగు రాష్ట్రాలు అవలంబిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ సివిల్ కోర్టులోరూ. 20 లక్షల కేసులు వేస్తున్నందున, కేసులు ఎక్కువ అయ్యి సత్వర న్యాయం ఆలస్యం అవుతుందన్నారు. దీంతో ఈ కేసుల పరిష్కారానికి అసాంఘిక శక్తుల వద్దకు వెళుతున్నట్లు గుర్తు చేశారు. కావున జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రూ.10 లక్షలకే కేసుల పరిధి తగ్గించాలని అంతకు మించి ఎక్కువ వాల్యూ ఉంటే కేసులన్నీ సీనియర్ సివిల్ కోర్టులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

చెత్త వేస్తే జరిమానా

(మొదటి పేజీ తరువాయి) వెంటనే చేయించవలసిం దిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఏసీ నగర్ వద్ద భవన నిర్మాణమునకు సంబంధించి వ్యర్థాలు రోడ్డుకు అడ్డంగా ఉండటాన్ని గమనించిన కమిషనర్ భవన యజమానులకు నోటీసులు జారీ చేసి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డుపై నిర్మించిన తాత్కాలిక షెడ్డును తొలగించాలని, కాలువలపైన జరుగుతున్న భవన నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయవలసిందిగా, నగరపాలక సంస్థకు సంబంధించిన ఓపెన్ సైట్లకు ప్రహరీ గోడలను నిర్మించి స్థలములు అన్యాక్రాంతం కాకుండా చూడవలసినదిగా, నగరపాలక సంస్థ అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవన నిర్మాణమును నిలిపి వేయవలసిందిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ద్వారకామయి నగర్ వద్ద కల్వర్టుల నిర్మాణము కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని కొన్ని ఫ్లోర్ పాయింట్స్ వద్ద చెత్త వేయకుండా ఆ ప్రదేశములలో తులసి మొక్కల కుండీలను ఏర్పాటు చేసి, ప్రజలకు ఇక్కడ చెత్త వేయరాదు అనే సందేశముతో పాటు అవగాహన కల్పిస్తున్నందుకుగాను శానిటేషన్ సిబ్బంది కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, యస్.ఈ. రామ్మోహన్ రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, డి.ఈ.ఈ.లు రఘురాం, ముజాహిద్దీన్, ఏ.సి.పి. ప్రకాష్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, సర్వేయర్ కామేశ్వరరావు, స్థానిక నాయకులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారులకు ఉచిత భోజనం

(మొదటి పేజీ తరువాయి) సమస్యలతో బాధపడుతూ ఏదైనా ఆసరా ఇవ్వండయ్యా అని మరొకరు.. ఇలా జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు తీరుస్తారనే కొండంత ఆశతో ప్రతి సోమవారం కలెక్టరేట్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు పేదలు వస్తుంటారు. రానూ పోను బస్ చార్జీలు, ఇతర ఖర్చులు భరిస్తూ, మరలా భోజనానికి ఖర్చు ఎందుకని కడుపు మాడ్చుకుని వెళ్లే వారు కొందరు. అటువంటి వారి కష్టాన్ని గుర్తించిన జిల్లా యంత్రాంగం ఈ సోమవారం అర్జీదారుల సౌకర్యార్థం మంచి భోజనాన్ని తయారు చేయించారు. కలెక్టర్కు అర్జీ ఇచ్చి బయటకు రాగానే ఉచిత భోజనం వడ్డించడంతో అర్జీదారుల ఆనందానికి అవధులు లేవు. ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు తమ సమస్యలను సావధానంగా ఆలకించి, పరిష్కరిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా, మంచి భోజనం పెట్టి కడుపు నింపారని పేదవాని ఆకలిని గుర్తించిన ప్రభుత్వం అంటూ ఆనందం వెలిబుచ్చారు.

నూర్ భాషా దూదేకులకు చట్ట సభల్లో అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-మర్రిపాడు: రాష్ట్రంలో ఇరవై లక్షల జనాభా కలిగిన నూర్ భాషా దూదేకుల కులస్తులకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలని నూర్ భాషా కార్యవర్గ మండల అధ్యక్షులు ఎస్.కె.మహబూబ్ భాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మర్రిపాడులో సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013లో గుంటూరులో జరిగిన దూదేకుల గర్జన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నూర్ భాషా లకు తెలుగుదేశం పార్టీ తరుపున 5ఎమ్మెల్యే, 2ఎంపీ సీట్లు కేటాయిస్తామని లక్ష మంది సాక్షిగా ప్రకటించారని కానీ ఎలాంటి సీట్లను కేటాయించలేదన్నారు. అదేవిధంగా యువ గళంలో మంత్రి నారా లోకేష్ చట్ట సభల్లో అవకాశం ఇస్తామని మాట ఇచ్చారని చెప్పారు. నామినేటెడ్ పదవుల్లోముస్లిం లతో పాటు నూర్ భాషా లకు జనాభా ప్రాతిపదికిన నామినేటెడ్ పదవులు కేటాయించాలని కోరుతున్నామన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, 100కోట్లు లను కేటాయిస్తామని ప్రకటించారు. కొన్ని కార్పొరేషన్లు ప్రకటించగా, నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు. ఇప్పటికయినా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో నూర్ భాషాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పార్టీల తరుపున నూర్ సంఘం అభ్యర్థులను నియమించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం మండల కార్యదర్శి ఆర్ సిద్దయ్య, వైస్ ప్రెసిడెంట్ షేక్ కాలేషా, సమన్వయ కమిటీ అధ్యక్షులు హుసేన్ పీరా, మహబూబ్ సాహెబ్, ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

విశాలాంధ్ర-కావలి: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలకు తీరని ద్రోహం జరుగుతుందని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలకు మోక్షం ఎప్పుడు అంటూ విమర్శించారు. గత పది నెలల కూటమిపాలనలో అంతా ప్రజా వ్యతిరేకత వెల్లువెత్తుతుందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు రాకపోవడంతో విద్యార్థుల కుటుంబాలు కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాయన్నారు. అంతకుముందు 2014-19 మధ్య చంద్రబాబు పాలనలో కూడా ఇదే మాదిరి హామీలిచ్చి మోసగించారన్నారు. ఇప్పుడు కూడా అదేవిధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కావలి కందుకూరు ఎమ్మెల్యేల అవినీతికి హద్దు పద్దు లేదని విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా యువత పోరు ప్రచార సామాగ్రిని ఆవిష్కరించారు. సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి నారాయణ, మద్ది రఘు, సన్నబోయిన ప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం సందర్భంగా చీరల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు రూరల్ డైకస్ రోడ్ వెంగళరావు నగర్ ఏ బ్లాక్ చిన్న మసీద్ వద్ద రంజాన్ మాసం సందర్భంగా పేద మహిళలకు 150 మందికి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ కే బి చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ షేక్అల్లావుద్దీన్150 మందికిచీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి మరియు ఎస్కెబి చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు హాజీ షేక్ మొహమ్మద్ హనీఫ్ వారికి ఎస్కెబి చారిటబుల్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ సభ్యులు తరుపున వారికి ధన్యవాదాలు తెలియజశారు. ఈ కార్యక్రమంలో నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎస్కేబి ఫౌండేషన్ కరోనాకాలంలో అనేక పేద ప్రజలకు అండగా నిలిచి సేవలందించిందని రాబోయే రోజుల్లో పేద మహిళలకు పేద విద్యార్థు లకు ఆర్థిక సహాయ సహకారాలు అందించనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ ఇన్చార్జి మల్లికార్జున్ రెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు హెచ్ రహమాన్, లీగల్ సెల్ సుధీర్, మీడియా ఇంచార్జ్ సంజయ్ కుమార్, నెల్లూరు మహిళా మైనారిటీ ప్రెసిడెంట్ నూర్జహాన్, టి.బద్రీ, నరేంద్ర టి, సయ్యద్ రహమతుల్లా ఇర్ఫాన్ అబ్దుల్లా రషీద్ ఖాన్ సుజాత మల్లికా జినాథ్ శ్వేత లక్ష్మీ సయ్యద్ అష్రఫ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎస్ కె బి చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లంపల్లి లింగయ్యని పరామర్శించిన టిడిపి యువ నాయకుడు

విశాలాంధ్ర-మనుబోలు: సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అండదండలతో, గాలి రామకృష్ణ రెడ్డి ఆశీసులతో సదా మీతోనే అంటున్న పొట్టెల ప్రసాద్ మనుబోలు మండలం వీరంపల్లి గ్రామం లింగారెడ్డిపల్లి ఎస్టీ కాలనీలో అనారోగ్యంతో మంచానికే పరిమిత మైన ఎల్లంపల్లి లింగయ్యను పరామర్శించిన మన వీరంపల్లి టీడీపీ యువ నాయకులు పొట్టెల ప్రసాద్ 15 వేల పెన్షన్కు లింగయ్య అర్హుడని గుర్తుంచి దానికి సంభందించిన డాకుమెంట్స్ను తానే స్వయంగా రాసుకొని అధికారులకు తెలియజేయడమైనది.అలాగే లింగయ్య కుమార్తెకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్ని తెలిపి ఆర్థిక సాయం కూడ చేయడమైనది.

బీదకు ఎమ్మెల్సీ ఇవ్వడంపై గద్దె రామకృష్ణ హర్షం

విశాలాంధ్ర-కొండాపురం: టిడిపి ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర కు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ ఇవ్వడంపై ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. బీద పార్టీకి చాలా సంవత్సరాల నుంచి సేవలందించి కష్టకాలంలో పార్టీని కనిపెట్టుకొని ఉండి నాయకులను కలుపుకుంటూ పార్టీకి బలోపేతానికి కృషి చేసిన బీదకు ఎమ్మెల్సీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు.

చెంచులక్ష్మీపురంలో వృద్ధుని ఆత్మహత్య

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ చెంచులక్ష్మీపురంలో సోమవారం బెజ్జం వెంకరెడ్డి (75) ఇంటిలోని ఫ్యాన్ హుక్కుకు ఉరి వేసుకొని మృతిచెందాడు. వెంకటరెడ్డికి పిల్లలు వివిధ ప్రాంతాలలో స్థిరపడి ఉన్నారు. భార్య చనిపోయినప్పటి నుండి ఒంటరిగా ఉన్న క్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మహిళను పనిమనిషిగా చేర్చుకున్నాడు. ఈ మధ్యకాలంలో కొన్ని ఆర్థికపరమైన అంశాలలో విభేదాలు రావడంతో ఆమె ఉరివేసుకొని మృతిచెందింది. దాంతో మనస్థాపానికి గురి అయిన వెంకరెడ్డి కూడా సోమవారం ఉరి వేసుకున్నాడు. చుట్టుపక్కలవారు ఇచ్చిన సమాచారంతో ఇంటికి వచ్చిన ఆయన కుమారుడు పెద్దిరెడ్డి ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బిట్రగుంట ఎస్సై బొజ్యానాయక్ మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంటకు గిట్టుబాటు ధర కావాలని వైసిపి ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-విడవలూరు: రైతులు పండించిన పంట కు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమ వారం విడవలూరులో అంకమ్మ దేవాలయం నుండి తాసిల్దారి కార్యాల యం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోన్ల అక్షిత్ రెడ్డి మాట్లాడుతూ గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ఎకరాకు నాలుగు పుట్ల పది తూముల లెక్కన పండేవని రైతుకు ఒక లక్ష పైచిలుకులు డబ్బులు వచ్చేదని ప్రస్తుతం రైతుకి ఎకరాకు 50 60 వేలు మాత్రమే వస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఎకరా పెట్టుబడి 35 వేలు ఖర్చు అవుతుందని రైతుకు గిట్టుబాటు ధర లేక ఈ ప్రభుత్వంలో నష్టపోతు న్నారని అన్నారు. ప్రభుత్వం రూ.19,720 ప్రకటించిన అధికారులు సమన్వయ లోపం వలన మిల్లర్లో కరువై మద్దతు ధరకు అమ్ముకో లేకపోతున్నారని ఆయన అన్నారు. అనంతరం తాసిల్దార్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరు చలపతి రావు నాయకులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబురెడ్డి చెమట శేషగిరిరావు తిక్కవరపు జనార్దన్ రెడ్డి భాస్కర్ ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త సావిత్రి బాయిపూలే

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని బహుజన ప్రజా సంఘం అధ్యక్షుడు, యువ న్యాయవాది ఇర్ల వెంకట రమణయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం నగరంలోని మినీ బైపాస్ రోడ్లో ఉన్న పూలే దంపతుల విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బాలికలకు దేశంలోనే ప్రత్యేకంగా తొలిసారి పాఠశాల లను నెలకొల్పిన సమాజ సేవకురాలు బహుముఖ ప్రజ్ఞాశాలి సావిత్రి బాయి పూలే అని అన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోవూరు బాబురావు, ఇమ్మానుయేలు, ఆత్మకూరు చిన్న కొండయ్య, వసంత్, దయాకర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల పనిభారం తగ్గించాలి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలో పని చేస్తున్న పంచా యతీ కార్యదర్శుల పని భారం తగ్గించాలని ప్రజా విజ్ఞప్తుల దినం లో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రమణ్యానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బోగోలు మేజర్ పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 13 రకాల సర్వేలు మరియు పంచాయతీలో నిత్యం నిర్వహించవలసిన పనులతో సతమతమవుతున్నామని దాంతో సెలవుదినాలలో కూడా కుటుంబ సభ్యులతో గడపలేక తీవ్రపని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతు న్నామని ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టిసారించి పని భారం తగ్గించాలని కోరారు. పై కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, పద్మ, కృప, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంత మహిళ సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర-ముత్తుకూరు: దేశంలోనే మహిళలకు ఆదర్శవంత మహిళ సావిత్రి భాయి పూలే అని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయ కర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సర్వేపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొట్టమొదట మహిళా విద్యావంతురాలు, ఉపాధ్యాయిని, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆ మహాతల్లిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు, యువతులు, బాలికలు సమాజానికి ఉపయోగపడే విధంగా కలిసికట్టుగా నడుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, నారదాసు రవి, మండల ప్రధాన కార్యదర్శి కాకి శివకుమార్, సందూరి శ్రీహరి, కంటే సుధాకర్, మణి, అశోక్ మస్తాన్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్‌లో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కావలి గ్రీష్మ నామినేషన్ దాఖలు ప్రక్రియలో మంత్రి నారా లోకేష్ తో కలిసి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. సోమవారం అసెంబ్లీలో నామినేషన్ ప్రక్రియ జరగగా ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పాల్గొని మద్దతు తెలియజేశారు. నామినేషన్ వేసిన కావలి గ్రీష్మకు ప్రశాంతిరెడ్డి అభినందనలు తెలియజేశారు.

బీదకు మంత్రి లోకేష్ అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: శాసన సభ్యుల కోటా నుంచి టిడిపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన టిడిపి సీనియర్ నేత బీద రవిచంద్ర సోమవారం మర్యాద పూర్వకంగా మంత్రి లోకేష్‌ను కలిశారు. ప్రజాసమస్యలను శాసన మండలి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రవిచంద్రకు లోకేష్ అభినందనలు తెలిపారు.

ఇంటి నుండి చెత్త సేకరణ

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలం దాచూరు గ్రామపంచాయతీ నందు ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి జి.వి రమేష్ బాబు పరిశీలించడం జరిగినది. అలాగే గ్రామ సచివాలయం సందర్శించి ఇంకా సంపూర్తిగా ఉన్న సర్వేల మీద రివ్యూ నిర్వహించడం జరిగినది. త్వరగా సర్వేలన్నీ పూర్తి చేయాలని సిబ్బందికి తెలియజేయడం జరిగినది. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారానికి మూడుసార్లు సార్లు మీ ఇంటి దగ్గరికి వస్తారని వారికి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని గ్రామంలో ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమము నందు మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ చెత్త నుండి సంపద కేంద్రం దగ్గర వ్యర్థాలను ఏ విధంగా వేరు చేయాలని అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్ అండ్ ఆర్డి జీవి రమేష్ బాబు మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్‌తో పాటు గ్రామ సర్పంచ్ రాజుల అనురాధ గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రి భాయి పూలే

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని జనతా వాకర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం నగరంలోని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, నిమ్న వర్గాల అభ్యున్నతి కొరకు విశేష కృషి చేసినారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయల మధు, పోలిచెర్ల ఉదయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తిరకాల శివా గౌడ్, తణుకు ముని బాబు జిల్లా కార్యదర్శి తులసి, పైడి చరణ్ తేజ, దోర్నాదుల పవన్ గౌడ్ జిల్లా న్యాయ సలహా కార్యదర్శి నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు రుణాలు ఇవ్వక పోవడం అన్యాయం

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి

విశాలాంధ్ర-కావలి: సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా గిరిజనులకు రుణాలు ఇవ్వక పోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఆర్‌డిఓకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో దళితులకు, గిరిజనులకు ఎస్‌సి ఎస్‌టి కార్పొరేషన్ ద్వారా ప్రతి సంవత్సరం రుణాలు ఇచ్చేవారని తెలిపారు. యానాదులకు మోపెడ్, వలలు ఇచ్చేవారని తెలిపారు. అనేక మందికి మేకలను పంపిణీ చేసేవారని తెలిపారు. దీని ద్వారా జీవనాభివృద్ధి మెరుగుపడేదని తెలిపారు. 7 సంవత్సరాల నుండి ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్‌లో డబ్బులు లేవనితెలిపారు. అమ్మ ఒడికి వేసి బడుగు వర్గాలకు మొండి చేయిచూపించారని తెలిపారు. గ్రామాలలో ప్రైవేటు బ్యాంక్‌లు, తండల వ్యాపారస్తులు, గ్రామాలపై పడి దోచుకుంటున్నారని తెలిపారు. 10 వేలు ఇస్తే 30 వేలు వసూలు చేస్తున్నారని తెలిపారు. కావలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ఎస్‌సి ఎస్‌టి ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి ప్రైవేటు బ్యాంక్‌లు కొద్దో గొప్పో ఇచ్చి ఇళ్లను జప్తు చేస్తున్నారని తెలిపారు. ఐటిడి ద్వారా సంవత్సరానికి 100 ఆటోలు, 50కార్లు, చదువుకొన్న గిరిజనులకు ఉపాధి కల్పించేవారని తెలిపారు. బడుగు వర్గాలను ఎలక్షన్ సమయంలో 500 ఇచ్చి ఓట్లు వేయించుకొంటున్నారని తెలిపారు. జిల్లా యానాది సమాఖ్య అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ మాట్లాడుతూ నెల రోజుల లోపు బిసిలకు ఇచ్చినట్లే మాకు కూడా రుణ సౌకర్యాలు కల్పించక పోతే యానాది మహిళలతో జిల్లా వ్యాప్తంగా కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, జెడ్డా వాసు, చలంచర్ల మహేష్, కత్తి శేషమ్మ, ఇంకా అనేకమంది గిరిజనులు, దళితులు పాల్గొన్నారు.

గర్భవతులకు పరీక్షలు

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరు లోని వైద్య ఆరోగ్య కేంద్రం లో జాతీయ ఆరోగ్య కార్యక్రమం (ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్) గర్భవ తులకు పరీక్షల కార్యక్ర మం జరిగినది. వైద్యాధికారి వైద్య అధికారిని సాయి ప్రియాంక మొత్తం 25 మంది గర్భవతు లకు పరీక్షలు జరిపి, మందులు ఇవ్వడం జరిగినది. అనంతరం గర్భవతులను సమావేశ పరచి వారికి ఆరోగ్య సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. గర్భవతులు అందరూ పోషకాహారను గర్భకాలంలో తీసుకోవాల్సి ఉంటుంది అని, కాన్పులు హాస్పిటల్స్ నందు మాత్రమే జరగాలని, ఇంటి వద్ద కాన్పులు జరగ కూడదని వైద్య అధికారిని వారికి అవగాహన కల్పించడం జరిగినది. అనంతరం అరటిపండ్లు, వేరుశనగ ముద్దలు, బిస్కెట్ పాకెట్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం నందు సిహెచ్ఓ భాస్కరరావు, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సోమశిల నీటిని సముద్రం పాలు చేస్తారా?

గౌరవరం మేజర్ ఏఈ తీరుపై బలిజేపల్లి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-జలదంకి: ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టుకొని, సరైన రీతిలో పంటల సాగుకు వినియోగించి పంటలు పండేందుకు కృషి చేయాల్సిన అధికారి విచ్చలవిడిగా నీటిని విడుదల చేసి సముద్రం పాలు చేయడం మంచి పద్ధతి కాదని సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఇందుకు నిదర్శనం కావలి కాలువ పరిధిలోని గౌరవరం మేజరు అన్నారు. గౌరవరం మేజర్ పరిధిలో 20 రోజుల క్రితమే వరి పంటలు కోశారని, అయినా కూడా ఇప్పటికీ గౌరవరం మేజర్ లో సోమశిల జలాలను ఏఈ విడుదల చేశారని, గడ్డి మోపులు ఉన్న పొలాలలో ఈ నీరు చేరి రైతన్నలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. ఈ సంవత్సరం వరి పైరు ఎదగక, పశువులకు వరిగడ్డి అందడం కష్టమైన తరుణంలో, అరకొరగా ఉన్న గడ్డి కూడా నీటిపాలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేజర్ నుంచి సోమశిల జలాలు సముద్రం పాలవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు రెండవ పంటగా పత్తి సాగు కోసం ఏఈకి ముడుపులు చెల్లించా రని ఆయన ఆరోపించారు. అందువలననే అవసరానికి మించి గౌరవరం మేజర్ కు నీటిని ఏఈ విడుదల చేశారని, ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బలిజేపల్లి విజ్ఞప్తి చేశారు.

పార్టీ పూర్వ వైభవానికి కలిసికట్టుగా కృషి చేద్దాం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కలిసికట్టుగా కృషి చేద్దామని మండల వైసీపీ కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసింహం తెలిపారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెం వైసీపీ కార్యాలయంలో నూతన మండల కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మీనరసింహ మాట్లాడుతూ కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని చెప్పారు. కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా కలిసి కట్టుగా పోరాడాలని సూచించారు. కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే రోజుల్లో విజయం సాధించవచ్చు అని సూచించారు. అనంతరం 13 విభాగాలకు సంబంధించి ఒక్కొక్క విభాగానికి 13 మంది చొప్పున కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం కార్యకర్తలు నాయకులు నూతనంగా ఎన్నికైన మండల వైసీపీ కన్వీనర్ అనుములు లక్ష్మీ నరసింహను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చింతలపూడి రవీంద్ర కాకు వెంకటస్వామి నలమోతు చంద్రమౌళి ఇరుపని అంజయ్య, కట్టా హనుమంతురావు, నాగిరెడ్డి శివరామిరెడ్డి గుత్తా గోపి, చుండి ఎంపిటిసి చౌడబోయిన యానాది, అమ్ముపాలెం సర్పంచ్ చెన్నెబోయిన ఓబులు కొండయ్య, యాళ్ల శివకుమార్ రెడ్డి, ప్రగడ రవి, పెయ్యల మల్లికార్జున, అనుమోలు సుబ్బారావు, నవులూరి హజరత్తయ్య, మద్దాలి రామారావు, దామా రమేష్, ప్రగడ శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిక్కన పార్క్ పునర్ నిర్మాణంపై అధికారులతో చర్చ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణ సమీపంలోని రాజంపేట, పెంచలకోన సర్కిల్ ప్రక్కన శిధిల వ్యవస్థలో ఉన్న తిక్కన వాటిక పార్కును రాపూరు మండల ప్రముఖులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన మాజీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి సంబంధిత పంచాయతీ రాజ్ అధికారులతో, కూటమి నాయకులతో, స్థానికుల తో కలిసి పునర్నిర్మాణమునకు అభివృద్ధి చేసేందుకు రాపూరు మండల అధికారులతో పలు అంశాలను రాపూరు మండల మాజీ పెంచలకోన దేవస్థానం చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి చర్చించారు.

విశిష్ట సేవలందించిన సయ్యద్ ఆరీఫాకు సన్మానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వి. హనుమంతయ్య అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళల సన్మాన సభలో రాపూరు స్థానికురాలైన ఏకైక వార్డ్ మెంబర్‌గా సెలెక్ట్ అయిన పంచాయతీ నుండి పార్లమెంటు వరకు వెళ్ళి రాపూరు మండలానికి మంచి పేరు తెచ్చిన సయ్యద్ ఆరిఫాను రాపూరు, నెల్లూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు.

ఉపాధి కూలీల నిరసన

విశాలాంధ్ర-ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడు లోను జాతీయ ఉపాధి హామీ కార్యాలయానికి కొల్లూరు పాడుకు చెందిన పలువురు కూలీలు చేరుకొని ఒక న్యాయం చేయాలంటే అధికారులు నిలదీసే ప్రయత్నం చేశారు. స్థానికంగా ఉన్న రాజకీయ అనుస్థితి వల్ల ఉపాధి హామీ పనుల్లో పోటీతత్వం పెరిగి ఎవరి ఉనికి వారు కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా కూలీలు కొంత ఇబ్బంది గురైన సంగతి బయటకు వచ్చి వారు తమ ఇష్టం వచ్చిన వ్యక్తులతో కూలికి వెళ్తాము ఇప్పించండి అంటూ ఆవేదన చెందారు ఇంతలో రంగప్రవేశం చేసిన అధికారి నేను కొత్తగా వచ్చాను వాస్తవ వాస్తవ పరిశీలించి పై అధికారుల దృష్టికి తీసుకునిపోయి తమకు వంద రోజులు పని దినాలు కల్పించి తమకు రావలసిన ప్రతి రూపాయి వచ్చే విధంగా చర్యలు చేపడతారని వచ్చిన మహిళలకు నచ్చచెప్పి పంపించి వేశారు. అయితే ఈ తప్పిదాలకు కారణం నూతనంగా నూతనంగా ఏర్పాటు నియమించబడిన ఒక వ్యక్తి వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని అక్కడకు వచ్చినవాళ్లు అర్థమవుతుంది.

వీధి లైట్లకు మరమ్మతులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో వీధి లైట్లు మరమ్మతులకు గురికావడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకున్న సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి మరమ్మతులు గురైన వీధి లైట్లను సిబ్బంది చే మరమ్మతులు చేపించారు. అవసరం అయిన చోట కొత్త వీధీదీపాలు వేసినట్లు సర్పంచ్ అమరేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనరేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే సమస్య ను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుమోలు సుబ్బారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీద విధేయతకు రెండోసారి శాసన మండలి సభ్యత్వం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్ర పేరును ఖరారు చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. ఈ సందర్భంగా బీద రవిచంద్రన్ జిల్లా రాష్ట్ర చెందిన పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదామస్తాన్ రావు మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డిగిరిధర్ రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఒట్టూరు సంపత్, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ పియల్ రావు ఐటీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ రసూల్ అభిమాన ఆత్మీయ నాయకులు బీదని కలిసి శుభాకాంక్షలు తెలిపి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

జిల్లాలో 3182 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 3182.520 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 571.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతులందరూ కూడా ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోకుండా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర-కావలి: నిత్యం మనం వాడే ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్ల మీద పడవేయకుండా సమాజాన్ని కాపాడాలని ప్లాస్టిక్ సపరేటు చేసి డస్ట్ బిన్‌లో గాని మున్సిపాలిటీ పారిశుధ్య వాహనాల్లో గాని వెయ్యాలని ప్లాస్టిక్‌ని వాడటం వల్ల క్యాన్సర్ లక్షణాలు దగ్గరవుతారని ప్లాస్టిక్‌లో టీ తాగటం వల్ల ప్లాస్టిక్ ప్లేటులో భోజనం చేయడం వల్ల ఆరోగ్యానికి హానికరం అని, మన చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలన్నారు. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.సుందరం ఆర్. కరుణాకర్ బి.లక్ష్మీబాయి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు ఆటో డ్రైవర్లు లారీ డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

భాష్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: భాష్యం పాఠశాల నందు నెల్లూరులో జడ్ఈఓ లక్ష్మణ్ రావు ఆదేశాలు మేరకు 'గ్రాడ్యుయేషన్ డే' ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా క్లినికల్ సైకాలజిస్టు అసోసియేట్ ప్రొఫెసర్ పివి రెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల యొక్క మేధా శక్తి గురించి పిల్లలలో మొబైల్ వాడకం గురించి అవగాహన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూకేజి నుంచి 1వ తరగతికి 5వ తరగతి నుంచి 6వ తరగతికి వెళ్ళబోతున్న విద్యార్థులందరికీ ముఖ్య అతిథి, ప్రిన్సిపాల్ హెచ్ యం చేతుల మీదుగా సర్టిఫికేట్లు ప్రదానం చేయడం జరిగింది. పిల్లలు చాలా ఉత్సాహంగా డాన్స్ వేసి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు కరాటే విన్యాసం చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఛాంప్స్ హెచ్ యం అస్మతాజ్, చాంప్స్ ప్రోగ్రాం సుపైస్కూల్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ హైస్కూల్ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

రిలయన్స్ సంస్థకు 2600 ఎకరాలు అవసరమా?

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: పరిశ్రమలకు కేటాయించిన భూముల ఏళ్ల తరబడి ఖాళీగా ఉండటం బాధాకరంప్రతి సెజ్ లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి రైతుల త్యాగానికి సార్థకత చేకూర్చాలని కోరుతున్నాం. నైపుణ్యం కలిగిన విద్యావంతులెందరో మన ప్రాంతంలోనే ఉన్నారు. వారందరికీ ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించాలి అని అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ముత్తుకూరు మండలం కృష్ణపట్నం వద్ద పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం 2008లో 2600 ఎకరాల భూమిని రిలయన్స్ సంస్థకు అప్పగించారు. 2008 నుంచి ఆ భూములు ఖాళీగానే ఉన్నాయి. ఎకరాకు రూ.30 వేలు లెక్కన వేసుకున్నా ఏడాదికి రూ.9 కోట్లు ఆదాయం పోయింది. ఇండస్ట్రియల్ పాలసీ ప్రకారం భూములు కేటాయించిన తర్వాత రెండేళ్లలో పరిశ్రమ కార్యకలాపాలు ప్రారంభం కావాలి. రెండేళ్లు కాకపోయినా నాలుగేళ్లకైనా ప్రారంభించవచ్చు. అలా కాకుండా ఏళ్ల తరబడి భూములను బీడుగా పెట్టి రైతులు,రైతు కూలీలను పనులు లేకుండా పస్తులు పెట్టడం దురదృష్టకరం అప్పట్లో ఎకరాకు3 లక్షల పరిహారంఇస్తామంటే మేం ఒప్పుకోలేదు నేను ఓడిపోయి ప్రతిపక్షంలో ఉన్నా రైతులకు అండగా నిలిచి ఎకరాకు 7 లక్షల నుంచి7.70 లక్షలు ఇప్పించాం అప్పట్లో రూ.7 లక్షలకు శంషాబాద్ ప్రాంతంలో వస్తున్న ఆయా కంపెనీల ప్రతినిధులు అభ్యంతరం తెలిపినా మేం రాజీపడలేదు పోరాటం సాగించి ఆ రోజుల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించాం 2029 నాటికి 20 వేల కోట్లతో రెండు యూనిట్లు పెడతామని ఇప్పుడు రిలయన్స్ సంస్థ ముందుకొచ్చిందంటున్నారు. ఒక్కో యూనిట్‌లో 800 నుంచి 1000 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయంటున్నారు. ఆ ఉద్యోగాలను కూడా స్థానికులకే ఇవ్వాలని కోరుతున్నాను. 2600 ఎకరాల భూమి అంతా తమకు అవసరమని రిలయన్స్ సంస్థ చెబుతోంది. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పెన్నార్ డెల్టాలోని 2700 ఎకరాలతో రాచర్లపాడు వద్ద కిసాన్ సెజ్ ఏర్పాటు చేశారు. కృష్ణపట్నం సెజ్‌లో 7 వేల ఎకరాలు, మేనకూరు సెజ్ లోనూ ఇంకా భూములు ఖాళీగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక 10 ఎకరాల నుంచి 1000 ఎకరాల వరకు ఎంత భూమి ఉన్నా సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం శుభపరిణామం. ఇప్పటికే ఖాళీగా ఉన్న వేలాది ఎకరాల భూములను ఉపయోగంలోకి తీసుకొచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు.

పోలీస్ స్టేషన్‌కు శ్రీ ప్రతిభ మహిళా కళాశాల విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణ ప్రజల భద్రతా చర్యలలో భాగంగా శ్రీ ప్రతిభ మహిళా కళాశాల, కందుకూరు పోలీస్ స్టేషన్‌కు రూ.18 వేలు విలువైన సీసీ కెమెరా విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సి.వి.సుబ్రహ్మణ్యం, సీఐ కె.వెంకటేశ్వర రావు, టౌన్ ఎస్ఐ వి.సాంబశివయ్య పాల్గొన్నారు. శ్రీ ప్రతిభ గ్రూప్స్ సీఈఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ ప్రజా సేవలో భాగంగా మన బాధ్యతగా భావించి ఈ విరాళాన్ని అందజేశారు. సీసీ కెమెరాలు పోలీస్ విభాగానికి ఉపయోగ పడటమే కాకుండా, ప్రజలకు మరింత భద్రతను అందించేలా ఉంటాయి. భవిష్యత్తులో కూడా మేము సమాజానికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ముప్పరాజు హారిక మాట్లాడుతూ మహిళల భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీస్ విభాగానికి మా వంతు సహాయంగా ఈ విరాళాన్ని అందించాం. భద్రతాపరమైన చర్యల్లో ఇది ఉపయోగపడాలని ఆశిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆమనగంటి శ్రీరాములు 104వ జయంతి: ఏపీ ఎన్జీవో సంఘం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: 74 సంవత్సరాల క్రితం ఏపీ ఎన్జీవో సంఘం స్థాపనలో దాని అభివృద్ధిలో దాని అభ్యున్నతిలో ప్రధాన భూమిక పోషించిన ఆమనగంటి శ్రీరాములు 104వ జయంతి సందర్భంగా వేడుకలను నిర్వహించాల్సినదిగా రాష్ట్ర ఏపి ఎన్జిఓ సంఘం పిలుపు మేరకు సోమవారం నెల్లూరు ఎన్జిఓ భవనంలో జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఏపిఎస్ఐఇఎఫ్ ఫెడరేషన్ కూడా భారతదేశం అంతా పర్యటించి ఆయన రూపొందించిన సంస్థ మునుముందు ఈరోజునే ఒక ప్రత్యేకమైన సందర్భంగా ఆయన జయంతిని జరుపుకునే విధంగా కార్యక్రమాల రూపకల్పన చేయటం జరుగుతుందని పెంచలరావు అన్నారు. ఈ కార్యక్రమంనకు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, పదవీవిరమణ చేసిన సీనియర్ కామ్రేడ్స్ సి హెచ్ శ్రీనివాసులు డాక్టర్ విద్యా సాగర్ ఏ చిన అంకయ్య నళిని కుమార్, కరుణమ్మ, శ్రీధర్, కృష్ణంరాజు, కిరణ్,నతీష్ బాబు, పెంచలయ్య, రాజేంద్ర ప్రసాద్, విజయ కుమార్, కృష్ణ కుమార్, సువర్ణ, ప్రసాద్ రెడ్డి, నగర అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మార్కండేయులు, సురేష్, షంషుద్దీన్, మధు, రాధ, చెంచయ్య, మురళి, మహిళా నాయకులు చిన్నమ్మ, స్వర్ణలత, నవోదయ మొదలగు వారు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళి అర్పించి ఆయన ఆశయాలనుముందుకు తీసుకుపో తామని అన్నారు.

ఏకగ్రీవంగా మత్స్యకార సొసైటీ ఎన్నికలు

విశాలాంధ్ర-కలువాయి: నెల్లూరు జిల్లా కలువాయి మత్స్యకార సొసైటీ ఎన్నికలు ఈ రోజు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలు ఎన్నికల అధికారి శ్రీనివాసులు అధ్యక్షతన భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా జరిగాయి. సొసైటీకి 144 మంది సభ్యులు ఉండగా, 80 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో 9 మంది మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో నామినేషన్ టైమ్ అనంతరం వారిని ఇనానిమస్‌గా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం గెలుపొందిన సభ్యులు అధ్యక్షునిగా వజ్రాల శ్రీనివాసులు నీ ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో భద్రతలను ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు, ఎస్ఐ లో సుమన్, అనుష వారి సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించారు.

నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను సందర్శించిన తిరుపాల్ రెడ్డి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని నూతనంగా నిర్మాణంలో వున్న రెవెన్యూ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయ, భవనాల పనులను రాపూరు మండల ప్రముఖులు టిడిపి నాయకులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి సందర్శించి పనులు వేగవంతం చెయాలని తెలియజేశారు. వీరితో పాటు పంచాయతీ రాజ్ ఏఈ వాసు, మండలంలోని సర్పంచ్‌లు, టిడిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిలకూట క్షేత్రంలో స్వామివారికి తిరుమంజనసేవ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండబిట్రగుంటలో జరుగుతున్న శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం స్వామివారికి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య తిరుమంజనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి నర్రా భాస్కర్, ఏల్చూరు వెంకటసుబ్బారావు, పేటేటి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు పూలంగిసేవ, ఎనిమిది గంటలకు ధ్వజారోహణం, కొడిముద్దలు రాత్రికి శేషవాహన సేవలను ఉభయకర్తల సమక్షంలో నిర్వహించామని, మంగళవారం స్వామివారికి హనుమంత సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో రాధాకృష్ణ తెలిపారు.

నెల్లూరు సిటీ కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు కాంగ్రెస్ పార్టీ సిటీ నూతన కమిటీ పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి విజయవాడలో ప్రకటించినట్లు నెల్లూరు సిటీ ప్రెసిడెంట్ నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనరల్ సెక్రెటరీ గా వావిలపర్తి సుధీర్, ఉపాధ్యక్షులుగా కే సంజయ్ కుమార్, షేక్ అల్లా బక్షు ఇర్ఫాన్, చాగంటి సుస్మిత రెడ్డి, సెక్రటరీగా డాక్టర్ ఎన్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ నాగిరెడ్డి రాజేష్, ట్రెజరర్‌గా చీపినాటి ధనుంజయ్ ఎంపికైనట్లు తెలిపారు. షర్మిల రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీని నెల్లూరు సిటీలో బలోపేతం చేసేందుకు శాయ శక్తుల కృషి చేస్తామని, సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలలోకి తీసుకు వెళ్తామని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి నూతనంగా ఎంపికైన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో నెల్లూరు జిల్లాలో అన్ని కమిటీలు ఉత్సాహంగా కలిసి పని చేస్తాయని ప్రజల సమస్యలు గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందని చేవూరు అన్నారు.